Regd No. H/NL 16

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 16-1-76

అన్నిరకములైన
అచ్చుపనులకు
మీరు కోరిన
పెళ్ళిపత్రికలకు
మురళీ ప్రింటర్సు
యా. వి. అగ్రహారం
ట్రంకురోడ్డు – నెల్లూరు
Phone - 1552

# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 3

తప్పక చూడండి!
నెల్లూరు శ్రీరాం (A. C.) లో
16—1—76 నుండి
జోరో
ZORRO
(ఈస్ట్‌మన్ కలర్ హిందీ)
రోజు 3 ఆటలు
మ. 3 గం. సా. 6-30 రా. 10 గం.

# సంజయ్‌గాంధీ రంగ ప్రవేశం!

## యువకాంగ్రెస్ నాయకుడుగా ముందుకు తెస్తున్నారు!

( మా హైదరాబాదు విలేఖరి )

ఈవారంలో, అనుకున్నట్లు మోహన్‌లాల్ సుఖాడియా గవర్నరుగా ప్రమాణ స్వీకారం చేశారు. మనకు గవర్నరు కాగలడని మొదట అనుకున్న దీక్షిత్ కర్ణాటక రాష్ట్రం గవర్నరు అయ్యారు. దక్షిణ రాష్ట్రాలలో ప్రధాని అంతరంగిక సలహాదారుగా దీక్షిత్ వ్యవహరిస్తారు అనుకోవడంలో పొరపాటు వుండదు.

దీక్షిత్‌కు కేంద్రమంత్రిత్వం పోవడానికి కారణం ప్రధాని విశ్వాసం పోగొట్టుకోవడమేనని, ఉత్తరప్రదేశ్‌లో బహుగుణ వ్యతిరేక వర్గానికి మద్దత్తు ఇవ్వడమే కారణమని అనేవారు కొందరు ఉన్నారు. కాని ప్రధాని విశ్వాసాన్ని పోగొట్టుకోవడమే నిజమైతే ముఠా రాజకీయాలతో నిండివున్న కర్ణాటకకు గవర్నరుగా పంపవలసిన అవసరంలేదు. అంతిమ స్థాయిలో వున్న పాతకాంగ్రెసుకు కర్ణాటకలో మంగళహారతి పట్టడానికికూడా ఆయన ప్రయోజన పడవచ్చు. విదేశాలలో రాయబారుల ఉద్యోగాలకు తుల్యమైనది గవర్నరు ఉద్యోగం. కేంద్రంలో దీక్షిత్ అవసరంవస్తే, ఢిల్లీకి వెళ్ళే ఆహ్వానం ఎప్పుడూ వుంటుందికూడా!

విశాఖలో జరిగిన యువజన కాంగ్రెసు ప్రారంభానికి వచ్చిన ప్రధాని ఇందిరాగాంధి కార్యక్రమానికంటె హెచ్చుగాదృష్టి నాకర్షించినది, రాజకీయ ప్రాముఖ్యం గలది సంజయ్‌గాంధి యువజన కాంగ్రెసు సారథ్యం. పోలీసు అకాడమీలో స్నాతకోత్సవానికి ప్రధాని వచ్చినపుడుకూడా సంజయ్ హైదరాబాద్ వచ్చారు. ప్రస్ఫుటంగా కనపడే విషయమేమంటే– దేశంలో రాజకీయపరిస్థితులతో సంజయ్ సన్నిహిత సంబంధం వుంచుకోవాలని, సరియైన అవగాహన ఉంచుకోవాలని ప్రధాని కోరుతున్నది.

యువజనులలో ఆమెకు విశ్వసనీయ నాయకుడు లభ్యంకాలేదు. రాజకీయాలలో ప్రముఖస్థానం పొందేవరకు ఆమెకూడా యువజన కాంగ్రెసు నాయకురాలుగా పనిచేసిందికదా! అందుకని రాజకీయాల్లో సంజయ్‌కూడా అక్కడే ఓనామాలు దిద్దాలని ఆమె వాంఛించడంలో ఆశ్చర్యంలేదు. దానిద్వారా క్రొత్తనాయకులను సృష్టించడంకూడా సాధ్యమవుతుంది. కాని ఒక ప్రమాదం వుందని ఆమెకూడా గుర్తించే వుండాలి. తన ప్రత్యర్థివర్గం సంజయ్‌ను తనపై తిప్పకుండా చూసుకోవాలి. లేకపోతే రెండుమూడు సంవత్సరాలలో తేలిపోతుంది.

మన రాష్ట్రంలోకూడా ఎదుగుతున్న దేశనాయకుడుగా సంజయ్‌ను గుర్తించినవారున్నా, వారంతా వృద్ధతరంలోపడ్డారు. కనుక సంజయ్ రాజకీయాకాశంపై ఉదయించడం ఆశలు కల్పించలేదు. మన ముఖ్యమంత్రిమాత్రం ఆయనతో సమరస భావంతోనే వున్నాడు. చండీఘర్ ప్రభావం మన రాజకీయాలపై పడలేదు అను


—కొరవ 5 వ పేజీలో



ప్రధాని వారసుడు
సంజయ్ గాంధి


దృఢమైనవి - మన్నికైనవి

"ప్రభా" స్టీలు ఫర్నిచరు





మీకు కావలసిన గేజిలో, మీరుకోరే మాడల్సులో

ఇనుప బీరువాలు, ఇనుప పెట్టెలు, సోఫాకంబెడ్స్, ఆఫీసు టేబుల్స్
మంచములు, కుర్చీలు వగైరా సరసమైనధరలకు అమ్మబడును.
(స్కీం, వాయిదాలలోకూడా లభించును)




— వివరములకు —

మురళీకృష్ణ
ఎంటర్ ప్రైజస్ (రిజిష్టర్డు)



9, వెంచురామానాయుడు బిల్డింగ్స్
సుబేదారు పేట - నెల్లూరు.

బ్రాంచి: మెయిన్ బజార్, ఆత్మకూరు, నెల్లూరుజిల్లా.

# పిలకదొరలను పలకరిస్తే....

హరేకృష్ణ ఉద్యమం అనండి, ఉన్మాదం అనండి—దాన్ని నెల్లూరికి దింపి, దాంతోపాటు నెల్లూరుకు తగిన పిలకదొరలను పలకరిద్దామని దర్గామిట్టలోని వారి విడిదికి వెళ్ళాడీ విలేఖరి. రేబాలసుబ్బారెడ్డి తోటలో ఒకమూలనున్న చిన్న బౌల్‌హౌస్ వారి ప్రస్తుతపు విడిది. వారిగురువు భక్తివేదాంతస్వామి ప్రభుపాద వెళ్ళిపోయిన తర్వాత, ఆయనతో వెళ్ళేవారు వెళ్ళగా, ఏడెనిమిదిమందిమాత్రం అక్కడ మిగిలారు.

ఈ విలేఖరి అక్కడికి చేరేసరికి ఒక పిలకదొర శంకుస్థాపన జరిగినచోట మిగిలిన హోమభస్మాన్ని—బూడిదను—నుదుట దిద్దుకుంటూ వున్నాడు. మరొకస్వామి బావిలో నీళ్ళుచేదుతున్నాడు. ఇంకో హరేకృష్ణుడు కాషాయగుడ్డలు ఆరవేసుకొంటున్నాడు. లోపలికివెళ్ళాను. ఒక సన్యాసి ఇల్లు చిమ్ముకొంటుంటే, ఇంకొక స్వామి పొయ్యిముందుకూలబడి పూరీలు కాలుస్తున్నాడు.

విడిదిలో ఒక జపాను భక్తుడు కనిపించాడు— మృదంగం ముందరేసుకొని. "జపాన్ ప్రభుత్వం హరేకృష్ణ ఉద్యమాన్ని నిషేధించిందట కదా?" —అన్నానో లేదో స్వాములందరూ గయ్‌మనిలేచారు—లేదు, లేదు అంటూ! "మా ఉద్యమం జపాన్లో విపరీతంగా ప్రబలింది; ప్రజాదరణ పొందింది. అందువల్ల మా ప్రాబల్యాన్ని తగ్గించాలనుకొన్నది ప్రభుత్వం. మాలో ఇద్దరి 'వీసా'లను పొడిగించడానికి నిరాకరించింది. అంతమాత్రానికే ఉద్యమం నిషేధించబడిందంటూ దుష్ప్రచారం లేవదీశారు" —అన్నాడొకస్వామి.

"ఈనాటికీ మా పుస్తకాలు జపాన్‌లోనే అచ్చు అవుతున్నాయి. టోక్యోలో 'టైమ్' పత్రిక ఆసియా ఎడిషన్ ప్రచురింపబడుతున్న ప్రెస్సులోనే మా ఉద్యమ పత్రికలు అచ్చు అవుతున్నాయి" —అన్నాడింకొక పిలకదొర.

"మీరెందుకిలా తయారయ్యారు? ఏమి ఆనందం కనిపించిందిందులో మీకు? ఏ పరిస్థితులు మిమ్మల్ని సన్యాసంలోకి దింపాయి?" —అని అడిగాడీ విలేఖరి.

"ఈ లౌకిక ప్రపంచంతో విసిగిపోయాం; భౌతిక జీవితంతో విరక్తిచెందాము. మాకీ హరేకృష్ణనామ సంకీర్తనలో శాంతి లభించింది; హాయి కనిపించింది."

'మరి కొంతకాలానికి ఇదీ విసుగనిపిస్తే...?'

"విసిగించదు. అనిపించకూడదు. అనిపిస్తే అది మా లోపం. నియమబద్ధంగా, త్రికరణశుద్ధిగా హరినామ జపం చేయలేకపోతే ఇందులోని విశిష్టత తెలియదు. అట్లా చెయ్యలేకపోతే అది మా తప్పేకానీ, ఉద్యమలోపంకాదు; కానేరాదు.'

'భారతదేశం భగవద్భక్తికి పుట్టినిల్లు కదా; భక్తితత్వానికి జన్మస్థలంకదా—మరి ఈ దేశానికి మీరు కృష్ణభక్తిని ప్రబోధించాల్సిన అవసరంవుందా?'

"మీరన్నది నిజం. ఇది మీ సంపద. కానీ మీరుదాన్ని విస్మరిస్తున్నారు. ఆధ్యాత్మిక చింతనను వదిలిపెట్టేసి, భౌతిక ఆనందానికి పరుగులెత్తుతున్నారు. అందులో శాంతిలేదని గుర్తించి మేము మీ వైపుకు వస్తుంటే, మీరు పాశ్చాత్యనాగరికత వైపుకు పయనిస్తున్నారు. మీ హృదయాల మీద ఏదో పొర ఏర్పడింది. దాన్ని తొలగించడమే మాకర్తవ్యం, మా ఉద్యమం."

"ఈ దేశంలో పేదరికంవుంది. చూస్తున్నారు కదా? పేదలకు మీరు చేసేసహాయం ఏమిటి?"

"పల్లెలకు వెళ్తున్నాం. రెండెద్దుల బండ్లలో వెళ్తున్నాం; వాళ్ళకు 'హరేకృష్ణ' తత్వాన్ని తెలియజేస్తున్నాం. జీవితంలో శాంతిని పొందే మార్గాన్ని చూపుతున్నాం. అన్నదానం చేస్తున్నాం; పరిశుభ్రజీవితాలు గడపమని ప్రబోధిస్తున్నాం."

"చైనా, రష్యావంటి కమ్యూనిస్టు దేశాల్లో తమ ఉద్యమం చొరబడలేకపోయిందేం స్వామీ?"

'ఇటీవల మా గురూజీ రష్యాలో కాసేపు ఆగినారు. అక్కడా హరేకృష్ణ భక్తులున్నారు. కానీ మొత్తమ్మీద కమ్యూనిస్టు

—తరువాత 6 వ పేజీలో

హరేకృష్ణ భక్తులలో మావిలేఖరి ఇంటర్వ్యూ

# 28 ఏళ్ల తర్వాత ఉద్యోగ విరమణ!


వెన్నెలకంటి సుబ్బారావు జీవయాత్రా చరిత్ర

— అనువాదం —

డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు

1829 జనవరి 1వ తేదీ నాటికి నా వయస్సు నలభైనాలుగేండ్ల పైన ఒక నెల గడిచింది, గడచిన ఎనిమిది సంవత్సరాలలో నా ఆరోగ్యం బాలా దెబ్బతిన్నది. ఘనత వహించిన కంపెనీవారి అమా దూరప్రాంతాలలో వివిధ ఉద్యోగస్థాయిలలో పనిచేయుచూ ఇరవై ఎనిమిది సంవత్సరాలు సేవించుకొనివున్నాను. అయితే ఏమీ సంపాదించి నిలువచేసుకోలేకపోయినాను. అప్పుడు నేను తీసుకుంటున్న జీతం మొత్తంలో సగం జీవితపర్యంతం పింఛన్‌గా పొందే అవకాశం వుండటం వల్ల, ఉద్యోగవిరమణం చేయడం వుచితమని నేను భావించుకొన్నాను. నాపై అధికారులు, శ్రేయోభిలాషులు ఇందుకు అంగీకరించరని తెలిసినప్పటికీ ఉద్యోగ విరమణకోసం అనుజ్ఞను కోరుతూ దరఖాస్తు సమర్పించుకోవడం జరిగింది. నెలసరి పింఛన్ మంజూరు చేయించవలసిందని కోరుతూ, ఈ దిగువ ఉదాహరించిన విజ్ఞాపనపత్రాన్ని 1829 ఏప్రిల్ నెలలో

—తరువాత 7 వ పేజీలో



"నా పంట నాట్యమాడుతూంది...
జై కిసాన్ ఎరువుల నుండి
వచ్చు ధనలాభం చూస్తూ!"

"నేను నా భూమికి తగిన మోతాదులో జై కిసాన్ ఎరువులను వేస్తాను. దీనివల్ల భూమి నాకత్యధిక పంటలనిస్తుంది! వివిధ భూములకు, పంటలకు అనువైన అత్యధిక పోషక ఆహారం జై కిసాన్ ఎరువులందున్నది. ఇవి "జై కిసాన్" చిహ్నం గల ప్రకాశవంతమైన పసుపు రంగు జువారి షాపులలో సులభంగా దొరుకును".

జై కిసాన్...యూరియా, యూరంఫాస్, సంపూర్ణ
అధిక దిగబడులకు, అధిక లాభాలకు
అత్యంత శక్తివంతమైన ఎరువులు




JAI KISAAN

జువారి ఆగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు— కర్నూలు, సికింద్రాబాదు, మద్రాసు, బెంగళూరు, ఢిల్లీ, నాగపూరు, పూనా.

లింటాస్-ZUA.47-205 TL

# నెర్వోటాల్ ఇమిటాల్
(రెడ్‌లేబుల్)

మాచే తయారు చేయబడుచున్న నెర్వొటాల్ పేరున్ను ఇమిటాల్ (రెడ్‌లేబిల్)గా మార్కెటు చేయుచున్నాము.

ఆకలిని, జీర్ణశక్తిని కలిగించును బలము చేకూర్చును.

220 మి లి సీసా: రూ. 7-50

**ఇండియన్ మెడిసిన్ సేల్సుహౌస్**

దూబగుంట నివాస్ — విజయవాడ-2


## బుచ్చిరెడ్డిపాళెం గ్రామపంచాయతి

# ప్రకటన

బుచ్చిరెడ్డిపాళెం గ్రామపంచాయతివారు క్రింద నదహరింపబడిన పనులు చేయుటకు రిజిస్టరు కంట్రాక్టరుదారల వద్దనుండి తే 21-1-76 ది సాయంత్రం 4.00 గంటలవరకు సీల్డుటెండర్లు తీసుకొనబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు అడిగితెలుసుకొనవచ్చును.

| వ నెం. | పనిపేరు | ఎస్టిమేటు | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | 9వ వార్డు టెంకాయతోపు రోడ్డు ఫారము చేయుటకు | రు. 4100-00 | 210-00 |
| 2. | 6వ వార్డు విద్యానదనంతోటి వరదయ్య ఇంటినుండి పొరదల కాలువవరకు రోడ్డు ఫారముచేయుట | 1800-00 | 9-[illegible] |
| 3. | 3వ వార్డు దేవాలయమువద్ద షెడ్డు నిర్మాణము (కొరవపని) | 5000-00 | 250-00 |
| 4. | వాటరుసప్లయి పైపులైను పాతానిబావి వరకు విస్తరణచేయుట (మంగళపాళెంలో) | 2100-00 | 105-00 |

పి. రాధాకృష్ణమూర్తి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు బుచ్చిరెడ్డిపాళెం గ్రామపంచాయతి


## Bharat Engineering Corporation




Bharat

భారత్ డీసెల్ ఆయిల్ ఇంజన్ 6, 8, 10 H. P.

Phone: 332 డిస్ట్రిబ్యూటర్స్: Grams: Bharat

**భారత్ ఇంజనీరింగ్ కార్పొరేషన్**

సుబేదారుపేటరోడ్డు :: నెల్లూరు-1.




దేశసౌభాగ్యానికి వెన్నెముక రైతు! రైతు పైరుకు వెన్నెముక

బాట్లిబాయ్ అండ్ కంపెనీవారి

# ఫీల్డు మార్షల్

ఆయిలు — ఇంజన్లు




రైతు శ్రమించి ప్రతి స్వేదబిందువుతో తన పొలాన్ని తడపాలని చూస్తాడు, ఫీల్డు మార్షల్' రైతుకు చేయూతనిచ్చి పాతాళగంగను సునాయాసంగా పైకిలాగి పైరుకు అందిస్తూ

రైతు సౌభాగ్యానికి పాటుబడుతుంది!
నిజమైన స్నేహితుడుగా నిలబడుతుంది!!

బాట్లిబాయ్ కంపెనీవారి మోటార్లు, జనరేటర్లు, పంపుసెట్లు, ఆయిల్ ఇంజన్ స్పేరుపార్టులు మావద్ద లభించును.

5/6 H. P. 7/8 H. P.

తయారుచేయువారు:
పటేల్ మాన్యుఫాక్చరర్స్, రాజకోట్
లీసో డిస్ట్రిబ్యూటర్సు:
బాట్లిబాయ్ & కంపెనీ, ప్రై. లి.
మద్రాసు-600001.

**రాధాకృష్ణా ఎంటర్ ప్రైజెస్**

సుబేదారుపేటరోడ్డు - నెల్లూరు

ఫోన్: 1584.


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot, Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)